క్లుప్తంగా

నేటి నుంచి రామాలయ వార్షికోత్సవం

గాజువాక: పాతకర్ణవానిపాలెంలోని రామాలయ వార్షికోత్సవం సోమవారం నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ ప్రతినిధులు కరణంరెడ్డి నర్సింగరావు, సిరసపల్లి అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా సోమ, మంగళ, బుధవారాల్లో అభిషేకాలు, హోమాలు, సుబ్రహ్మణ్యస్వామి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

బెల్లాల పెంటబాబుకు డాక్టరేట్


బెల్లాల పెంటబాబు

పెదగంట్యాడ: నేషనల్ కన్స్యూమర్స్ రైట్స్‌లో సేవలందించినందుకు బెల్లాల పెంటబాబుకు ముంబయి సెంట్రల్ క్రిస్టియన్ యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. వాసవీ రాష్ట్ర సేవాదల్ కార్యదర్శిగా పెంటబాబు సేవలందిస్తున్నారు. డాక్టరేట్ రావడంపై రాష్ట్ర ఆర్య వైశ్య సంఘం, గాజువాక ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

లంగ్స్ వ్యాధి బాధితునికి ఆర్థిక సాయం


బాధితునికి ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

గాజువాక: లంగ్స్ సంబంధిత వ్యాధితో కొద్దికాలంగా బాధపడుతున్న పట్నాయకుని సత్యారావుకు గాజువాక శిష్ట కరణ సంఘం నాయకులు ఆర్థికసాయం అందజేశారు. బాధితుని కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న సంఘం నాయకులు వై జంక్షన్‌లో గల అతడి ఇంటికి వెళ్లి ఆదివారం రూ.12వేలు అందజేశారు. కార్యక్రమంలో బలివాడ సత్యారావు, బాసంగి తిరుపతిరావు, కరకవలస గౌరీ ప్రసాదరావు, ఎస్.వెంకటేశ్వరరావు, డి.శ్రీకాంత్, డబ్బీరు హరి తదితరులు పాల్గొన్నారు.

చంద్ర రాజేశ్వరరావుకు ఘన నివాళి


చంద్ర రాజేశ్వరరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పెదగంట్యాడ: భారత కమ్యూనిస్ట్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు సేవలు మరువలేమని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు ఏజే స్టాలిన్ అన్నారు. ఎల్లేటి శ్రీనివాసరావు అధ్యక్షతన స్థానిక సన్యాసిరావు భవన్‌లో రాజేశ్వరరావు సంతాప సభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పల్లేటి పోలయ్య, ఆనంద్, అచ్యుతరావు, పోతన్న, సోమేష్, మాధవరావు, కృష్ణ, గెద్దన్న, హసన్, దేముళ్లు తదితరులు పాల్గొన్నారు.

ఇస్కాన్‌లో ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో రాధాకృష్ణులు

కొమ్మాది: సాగర్‌నగర్‌లోని ఇస్కాన్ మందిరంలో ఆదివారం వారాంతపు పూజల్లో భాగంగా హరేకృష్ణ, హరేరామ నామస్మరణతో ప్రత్యేక పూజలు చేశారు. రాధాకృష్ణ, సుభద్ర, బలభద్ర, జగన్నాథుడు, సీతారాములు, ఆంజనేయ, నరసింహస్వామి విగ్రహాలను వివిధ వర్ణాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారి లీలలు, మహిమలను వర్ణిస్తూ భక్తులు భజనలు, గీతాలాపన చేశారు.

ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి

- గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి
- నేటి నుంచి 74వ వార్డులో 'మా నమ్మకం నువ్వే జగన్'


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి


జీవీఎంసీ 87వ వార్డులో ఓ ఇంటి గోడకు స్టిక్కర్ అతికిస్తున్న కోమటి శ్రీనివాసరావు

పెదగంట్యాడ: కలిసికట్టుగా సాగుదాం... జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నుంచి మూడు రోజులపాటు 74వ వార్డులో జోరుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి అధ్యక్షతన స్థానిక టీఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కార్పొరేటర్, పార్టీ నాయకులంతా కలిసి ప్రతి ఇంటికీ వెళ్లాలన్నారు. ప్రజలను నేరుగా కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు పార్టీ సంధించిన ఐదు ప్రశ్నలకు జవాబులు అడగాలని, జనం మద్దతు కూడగట్టాలని వివరించారు. అంతేకాకుండా ప్రతి ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్తు అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రంతో కూడిన స్టిక్కర్లను అతికించాలని సూచించారు. అలాగే లబ్ధిదారుల సెల్‌ఫోన్లకు కూడా స్టిక్కర్లు అతికించి, ఆ ఫోన్ నుంచి పార్టీ సూచించిన నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలన్నారు. ప్రతిపక్షాలు ప్రజలను మభ్యపెట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నాయని, వాటికి దీటుగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ పోస్టులు పెట్టాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధికి, ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి తేడా కనిపించేలా ప్రచారం చేయాలన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకట్రామయ్య, తిప్పల గురుమూర్తిరెడ్డి మాట్లాడారు.

- జీవీఎంసీ 73వ వార్డు పరిధి సింహగిరి కాలనీ, నెహ్రూనగర్, సీడబ్ల్యూసీ, చిన నడుపూరు, గొంతిన వానిపాలెం, వుడా కాలనీ సచివాలయాల పరిధిలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డితో కలిసి కార్పొరేటర్ భూపతిరాజు సుజాత ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

సుపరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం

కూర్మన్నపాలెం: రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడంతోపాటు సుపరిపాలన అందించడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని పార్టీ 86వ వార్డు ఇన్‌చార్జి దామా సుబ్బారావు అన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా జగన్‌మోహన్‌రెడ్డినే మరలా ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని కోరారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. జేసీఎస్ కన్వీనర్ వాడపల్లి రామచంద్రరావు, వెలుగుల పరశురాముడు, చేగొండి శ్రీనివాసరావు, మాటూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గాజువాక: మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా 72వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జి సిరట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 4 సచివాలయాల పరిధిలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. 'జగనన్నే మా భవిష్యత్' స్టిక్కర్లను అంటించారు. వాసవి నాయుడు, మధుసూదన్‌రెడ్డి, వరలక్ష్మి, మధు, ఆదిలక్ష్మి, అనుపమ, ఇందిరా దేవి పాల్గొన్నారు.

- 66వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ వార్డులో ఆదివారం ప్రచారం నిర్వహించారు. గృహ సారథులు, వలంటీర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి ఆయా ఇళ్లకు స్టిక్కర్లను అతికించారు.
- మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి ఆయా ఇళ్లకు స్టిక్కర్లు అతికించారు. నాయకులు నీలాతి అచ్చిబాబు, వేపాడ శ్రీను, మిలియన్ తాతారావు, కొణతాల రాము, బాబులునాయుడు, రాజేశ్వరమ్మ, చట్టి అప్పలరాజు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం ప్రభంజనంలా కొనసాగుతోంది. జీవీఎంసీ 87వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ప్రతి ఇంటిని సందర్శిస్తూ జగనన్న స్టిక్కర్లు అతికిస్తూ ప్రభుత్వ సుపరిపాలనపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయ కన్వీనర్ బలిరెడ్డి నాగేశ్వరరావు, వర్రె రాజు, కోమటి రమాదేవి, జెర్రిపోతుల ఈశ్వరరావు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే జీవీఎంసీ 87వ వార్డు పరిధి ఎరుకులవీధి సచివాలయ పరిధిలో వార్డు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం నిర్వహించారు. బొడ్డ గోవింద్, ప్రగడ వేణుబాబు, మద్దుపు దామోదర్, చిత్రాడ వెంకటరమణ, ఎన్నేటి రమణ, దుగ్గపు దానప్పలు, గోవిందరాజు పాల్గొన్నారు. జీవీఎంసీ 88వ వార్డు యాదవ్‌జగ్గరాజుపేట సచివాలయ పరిధి ఎస్సీకాలనీలో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి మహాలక్ష్మినాయుడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. నమ్మి శ్రీనివాస్ ప్రసాద్, మాడిస అప్పలరాజు, గుంట్ల లక్ష్మి, ఉరుకూటి అప్పారావు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం: జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు అని వైఎస్సార్ సీపీ 68వ వార్డు ఇన్‌చార్జి గుడివాడ లతీష్ అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని వార్డు పరిధి అక్కిరెడ్డిపాలెంలో ఆదివారం గృహ సారథులు, కన్వీనర్లు, వలంటీర్లతో కలిసి నిర్వహించారు. సంధ్రాన నూకరాజు, వరదాడ వెంకటరమణ, నంబారు రాజు, నేలపాటి సత్యవతి, సయ్యద్ హుస్సేన్, తెంటు గోపాలరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కిరెడ్డిపాలేనికి చెందిన ఒక వికలాంగుడు జగన్‌మోహన్‌రెడ్డి స్టిక్కర్‌కు మొక్కుతూ 'జగనే నా దేముడు' అనడం పలువురిని ఉద్వేగానికి గురి చేసింది. జీవీఎంసీ 69వ వార్డు నాతయ్యపాలెంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని వార్డు అధ్యక్షుడు, ఏపీ ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బోగాది సన్యాసిరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. విరోతి రాము, సాలపు వెంకట్రావు, ఈగలపాటి యువశ్రీ, కమురున్నీసా బేగం, గృహ సారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.


అక్కిరెడ్డిపాలెంలో ఒక ఇంటికి స్టిక్కర్ అంటిస్తున్న వార్డు ఇన్‌చార్జి గుడివాడ లతీష్


మహిళకు సంక్షేమ పథకాల కరపత్రం అందజేస్తున్న బోగాది సన్యాసిరావు


స్టిక్కర్లు ప్రదర్శిస్తున్న దామా సుబ్బారావు, వైఎస్సార్ సీపీ నాయకులు


72వ వార్డులో ప్రచారం చేస్తున్న సిరట్ల శ్రీనివాస్ తదితరులు


66వ వార్డులో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ ఇమ్రాన్

రహదారి భద్రత నియమాలు పాటించాలి


అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ మహాలక్ష్మి

అగనంపూడి: రహదారి భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదరహిత ప్రయాణాలు సాగించాలని స్టీల్‌ప్లాంట్ ట్రాఫిక్ ఎస్ఐ మహాలక్ష్మి సూచించారు. అగనంపూడి శ్రమశక్తి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అగనంపూడిలో రహదారి నియమాలపై ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను అనుమతించరాదని, వేగ నియంత్రణ పాటించాలని, జాగ్రత్తగా వాహనాలు నడపాల్సిన అవసరం ఉందన్నారు. డ్రస్ కోడ్ పాటించాలని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపొద్దన్నారు. ఈ సందర్భంగా ఆమెను ఆటో యూనియన్ ప్రతినిధులు సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు సింగిడి సింహాచలం, కొయ్య నాగేష్, ఈగల తాతారావు, మామిడి సత్తిబాబు, తామర్ల బొరయ్యనాయుడు, తలారి కోటేశ్వరరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

79వ వార్డు అభివృద్ధికి కృషి


కార్పొరేటర్ శ్రీనివాసరావును సత్కరిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

అగనంపూడి: కార్పొరేటర్‌గా తనశక్తి మేరకు 79వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు అన్నారు. కార్పొరేటర్‌గా ఎన్నికై రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అగనంపూడికి చెందిన ప్రజా సంఘాల నాయకులు శ్రీనివాసరావును ఆదివారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల పాలనలో మూడున్నర కోట్ల రూపాయలతో రహదారులు, డ్రైనేజీలు నిర్మించడంతోపాటు అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. ఫార్మా కంపెనీ సహకారంతో అగనంపూడి జూనియర్ కళాశాలకు రూ.2.5 లక్షల విలువైన ఫర్నీచర్ అందించామన్నారు. అవసరాల ప్రాతిపదికన అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తామన్నారు. కార్యక్రమంలో కిడిమి హనుమంతురావు, బొబ్బరి సూరి, బలిరెడ్డి సత్యనారాయణ, తమ్మిన రాహుల్ చైతన్య, సింగిడి సింహాచలం, జగదీష్, రామారావు, ఎ.ఈశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి


ఎమ్మెల్యే నాగిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

గాజువాక: గాజువాక ప్రాంతంలోని సమస్యల పరిష్కారం కోరుతూ వాయిస్ ఆఫ్ గాజువాక, వరిష్ఠ పౌరుల సమాఖ్య ప్రతినిధులు ఎమ్మెల్యే నాగిరెడ్డికి ఆదివారం వినతిపత్రం సమర్పించారు. సమస్యలపై అన్ని శాఖల అధికారులతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే శంకుస్థాపనలు చేసిన పనులను సత్వరమే పూర్తి చేయడానికి అధికారులను ఆదేశించాలన్నారు. తమ సంఘాలు ప్రజల కోసం పని చేస్తున్నాయని, అందువల్ల ఒక భవన నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరారు. టి.వి.నాగేశ్వరరావు, ఏవీఎస్ఎం అప్పారావు, రమణరాజు, బి.హేమంతరావు, ఎస్.విశ్వనాథరావు వినతిపత్రం అందించారు.

చేనేత కులాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి


సంఘీభావం ప్రకటిస్తున్న వీవర్స్ ఫెడరేషన్ నాయకులు

గాజువాక: రాష్ట్రంలో 18 శాతంగా ఉన్న చేనేత కులాలకు ప్రభుత్వాలు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు బందారు ఆనంద్ ప్రసాద్ డిమాండ్ చేశారు. గాజువాకలో ఆదివారం నిర్వహించిన సమస్త చేనేతల ఉత్తరాంధ్ర సర్వసభ్య సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాలున్నప్పటికీ ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా చేనేతలకు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. వచ్చే ఎన్నికల్లో చేనేతలను గుర్తించాలని, లేని పక్షంలో చూస్తూ ఊరుకోబోమన్నారు. వీవర్స్ ఫెడరేషన్ ఉత్తరాంధ్ర నాయకుడు పప్పు రాజారావు, నాయకులు మహేష్ సమతం, తెడ్లపు వెంకటేశ్వరరావు, గుంటుక చంద్రశేఖర్, పప్పు దుర్గ రమేష్, ఆకిన వసంతకుమార్, కొప్పల రామ్‌కుమార్, రాపర్తి సుబ్బారావు, వానపల్లి సత్య, కర్రా రవి పాల్గొన్నారు.

వంద యూనిట్ల రక్తం సేకరణ


రక్తదాతలకు పత్రాలు అందిస్తున్న నిర్వాహకులు

అగనంపూడి: తమతోపాటు చదువుకొని, ఆడుతూ పాడుతూ తిరిగిన మిత్రుడు రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడంతో చలించిన మిత్ర బృందం రక్తదానం చేసి పది మంది ప్రాణదానానికి దోహదపడ్డారు. అగనంపూడికి చెందిన కొశిరెడ్డి గుణశేఖర్ ఈ నెల 1న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గుణశేఖర్‌తో బాల్యం నుంచి చదువుకొని ప్రస్తుతం ఇంజినీరింగ్ చేస్తున్న విద్యార్థులు ఆదివారం అగనంపూడిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో వంద యూనిట్ల రక్తదానం చేశారు. మిత్రునికి ఈ విధంగా నివాళులర్పించారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు


రాంనగర్‌లోని యునైటెడ్ ఇమాన్యుయేల్ చర్చిలో క్రైస్తవుల ప్రార్థనలు


పెదగంట్యాడ జంక్షన్‌లో శాంతిర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

పెదగంట్యాడ: ఈస్టర్ వేడుకలను పెదగంట్యాడ జంక్షన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సీయోను ప్రార్థనా మందిరం పాస్టర్ కణితి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శాంతిర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు బోధనలు అనుసరణీయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకట్రామయ్య, తిప్పల గురుమూర్తిరెడ్డి, నాయకులు మార్టుపూడి పరదేశి, మంత్రి రాజశేఖర్, కణితి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 68వ వార్డు మిందిరాంనగర్‌లో గల భెల్ యునైటెడ్ ఇమాన్యుయేల్ చర్చిలో ఆదివారం ఈస్టర్ పండగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 5.30 గంటల నుంచి 10 గంటల వరకు చర్చిలో ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పాస్టర్ జాకబ్ ఏఎన్ కుమార్, అధ్యక్షుడు పి.అలెగ్జాండర్, కార్యదర్శి కె.లబన్ రాజు, కోశాధికారి ఎస్.రవికుమార్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

హోలీ ఫ్యామిలీ ఆర్‌సీఎం చర్చిలో..

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 87వ వార్డు వడ్లపూడిలో గల హోలీ ఫ్యామిలీ ఆర్‌సీఎం చర్చిలో ఈస్టర్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్యారిస్ ప్రీస్ట్ రెవరెండ్ ఫాదర్ పి.రత్నకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ పసుపులేటి ఫ్రాన్సిస్ మాట్లాడుతూ ప్రజల పాప విముక్తి కోసం క్రీస్తు శిలువలో మరణించి తిరిగి లేచిన తీరును వివరించారు. కార్యక్రమంలో రెవరెండ్ సిస్టర్లు జూలిట్, ఇలారియా, క్రైస్తవ భక్తులు తదితరులు పాల్గొన్నారు.


చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

బొగ్గు రవ్వలతో కళ్ల మంటలు

- లారీల్లో ఓవర్ లోడ్‌తో నేలపై పడుతున్న బొగ్గు
- వెనుక వచ్చే వాహన చోదకులకు అవస్థలు


అగనంపూడి టోల్‌గేటు సమీపంలో రహదారిపై బొగ్గు నిల్వలు


లంకెలపాలెం నుంచి ఫార్మాసిటీకి వెళ్లే వంతెనపై బొగ్గు రవ్వలు


అన్‌లోడింగ్ చేసి వస్తున్న లారీలు

అగనంపూడి: పరిమితికి మించిన లోడ్‌తో బొగ్గు రవాణా చేస్తుండడంతో ప్రయాణికుల కళ్లల్లో మంటలు రేగుతున్నాయి. గంగవరం పోర్టు నుంచి హిందూజా పవర్ ప్లాంట్‌తోపాటు ఇతర ప్రాంతాలకు వందలాది లారీలతో నిత్యం బొగ్గు రవాణా చేస్తున్నారు. అయితే జాతీయ రహదారి మీదుగా వాహనాలు పరిమితికి మించి ఓవర్ లోడ్‌తో రవాణా చేస్తుండడంతో మార్గం పొడువునా బొగ్గు జారిపడుతోంది. ఆ లారీలను అనుసరించి వెనుక వెళ్లే వాహనచోదకుల కళ్లల్లో పడడంతో కళ్ల మంటలు కలుగుతున్నాయి. శ్రీనగర్ వంతెన, కూర్మన్నపాలెం టోల్ గేటుకు రెండు వైపులా, ఆర్టీఏ కార్యాలయం, అగనంపూడి వంతెనకు రెండు వైపులా, లంకెలపాలెం వద్ద రహదారికి ఎడమ వైపున రహదారి బొగ్గుతో నిండిపోయి నల్లగా మారిపోయింది. పెద్ద గాలి వీస్తే రహదారిపై చేరిన బొగ్గు రవ్వలు వాహనచోదకుల కళ్లల్లో పడుతున్నాయి. హోమీబాబా క్యాన్సర్ ఆస్పత్రి నుంచి లంకెలపాలెం వరకు రోడ్డంతా నల్లగా మారిపోయింది. రోడ్డుకు ఎడవ వైపున నల్లగా మారిపోయి చిన్నపాటి వర్షం కురిసినా రహదారి నల్లబారిపోయి మురుగునీటితో నిండిపోతుంది. జాతీయ రహదారిపై గోతులు ఉన్న చోట అధికంగా బొగ్గు నేలజారుతోంది. వంతెనలపై అయితే మరీ దారుణంగా నిల్వలు చేరిపోయాయి. ఓవర్ లోడ్‌తో రవాణా చేసే లారీలపై చర్యలు తీసుకోవడంతోపాటు వెంటనే దారిపొడువునా చేరిన బొగ్గును తొలగించే ఏర్పాట్లు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

నాలుగు వైపులా బొగ్గు రవ్వలే...

లంకెలపాలెం కూడలి నుంచి నాలుగు వైపులా మార్గాలు బొగ్గు రవ్వలతో నిండిపోయాయి. గాజువాక, సబ్బవరం, ఫార్మాసిటీ రోడ్డు బొగ్గుమయంగా మారాయి. స్థానికులు నిత్యం కళ్ల మంటలతో ఇబ్బంది పడుతున్నారు. తెల్లవారుజామున, రాత్రి పది గంటలు దాటిన తర్వాత బొగ్గు లారీల హోరుతో లంకెలపాలెం వాసులంతా ఉక్కిరిబిక్కిరవుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి.

– గెంజి రమేష్, లంకెలపాలెం

హైవే రూపురేఖలు మారిపోయాయి

కూర్మన్నపాలెం నుంచి లంకెలపాలెం వెళ్లే మార్గంలోని రహదారికి ఎడమ వైపున రోడ్డంతా నల్లగా మారిపోయింది. బొగ్గు వాహనాల వల్ల గుండగా మారి ద్విచక్ర వాహనాలు వెళ్తుంటే గాలికి కళ్లల్లో పడుతోంది. దీంతో కళ్లు ఎర్రగా మారిపోతున్నాయి. పోలీసులు, జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకొని బొగ్గు నేల జారకుండా చర్యలు తీసుకోవాలి. ఓవర్ లోడ్ తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి.

– గళ్ల రాజు, అగనంపూడి

కేంద్రం వైఖరి దుర్మార్గం


ఉక్కు రిలే దీక్షలో మాట్లాడుతున్న మంత్రి రాజశేఖర్

కూర్మన్నపాలెం: ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం మొదలుపెట్టి ఏళ్లు గడుస్తున్నా కేంద్ర ప్రభుత్వం చలించకపోవడం దుర్మార్గమని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకుడు మంత్రి రాజశేఖర్ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్లాంట్ ఆర్చి వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఆదివారం నాటికి 787వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షలో ఇంటక్ కాంట్రాక్ట్ కార్మికులు కూర్చుని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. శిబిరాన్ని ఉద్దేశించి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకుంటూ పోతే దేశంలో ఏ సంస్థ మిగలదన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేస్తే దేశం ఆర్థికంగా మరింత దిగజారిపోతుందన్నారు. ఉక్కు ప్రైవేటీకరణ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, కార్మికులంతా ఐక్యంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలన్నారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

శాకాహారంతో జీవితం ఆనందమయం


ర్యాలీ ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సుజాత

గాజువాక: శాకాహారంతో జీవితం ఆనందమయం అవుతుందని 73వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాత అన్నారు. పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూమెంట్, రత్నాలమ్మ పాపినాయుడు పిరమిడ్ ధ్యాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన శాకాహార సద్భావన ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలని, శాకాహారం తీసుకోవడం, ధ్యానం, యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్పిరిచ్యువల్ సొసైటీ అధ్యక్షుడు మీసాల శివ గణేశ్వరరావు, సభ్యులు అప్పల నర్సమ్మ, పుష్ప, పీఎస్ఎన్ మూర్తి, సుబ్రహ్మణ్యరాజు, జగదీశ్వరి, అప్పలరాజు, సురేష్, బాలాజీ, రామారావు, రమణారావు, రాజేశ్వరి, కళావతి, కనకారావు తదితరులు పాల్గొన్నారు.